# దుడ్డం

మిట్నాల వీరరాఘవశర్మ

అయితే నీవు నామాట వినవన్నమాట. నీవింత పెదవి మించిన పల్లువవుతావని కలలోకూడా అనుకోలేదురా తండ్రీ! ఏదో తండ్రి చచ్చిన పిల్లలుగదా అనుకొని వున్న నాలుగెకరాలు అమ్మి మీ పొట్టబెట్టి చదువు చెప్పించాను- పెద్దవాడేదో వాడిపొట్ట వాడు పూడ్చుకుంటున్నాడు- నీవూ ఏదో నాలుగురాళ్లు తెస్తావని, నా తలమీద ఏదో కిరీటం వుంచుతావని భ్రమపడ్డాను- నీ ఖర్మం ఈలా కాలింది- అంటూ ముసలమ్మ గొణుకుంకూ వంట యింట్లోకి వెళ్ళింది- మాధవరావు ఆవిడ పెద్దకొడుకు- కేశవుడు చిన్నవాడు- చిన్నవాడంటే బి, ఏ, పూర్తి చేసుకొని నిరుద్యోగ శాఖలో పనిచేస్తున్నాడు. మాధవరావు తల్లిమాట వింటూ తానే పెద్దవాడవడంచేత బాధ్యతంతా తన పైన్నే పడింది- అంచేత స్కూలు ఫైనలు అవడంతోటే గుమాస్తాగిరిలో చేరాల్పొచ్చింది- వచ్చే అరవై రాళ్ళలో పొట్టగడవడం చాలా కష్టమయినది- ముసలావిడ కేశవుని నౌకరీలో చేరమనడం, అతడు తిరుగుముఖం పెట్టడం ఆ యింట్లో మామూలయిపోయింది-

కేశవుని నానా మాటలనేసి, ముసలమ్మ దేపతార్చన చేసుకొని కొంత మనశ్శాంతిని పొందుదామని వంట యింట్లోకి వెళ్ళింది- 20 యేండ్లవాడు పెండ్లి పేరంటం లేకుండా మాలా మంగల కులంలో కలిసిపోవడం ఆ యమ్మ మనసుసు నమలేసింది- సరిసాటి వాళ్లు నవ్వుకుంటున్నారు- తండ్రిలేని పిల్లలు మరి యెలాగ పెరుగుతారను కున్నావు" అని యెత్తి పొడిచేవాళ్ళే అందరు కాలేజి జీతానికి డబ్బులేకపోతే ఇంట్లో వుండే పట్టె మంచం అమ్మికట్టింది- తానన్ని శ్రమలు పడి చదువు చెప్పిస్తే ఇదా వీడి చట్టుబండలు! అని ముసలమ్మ తన పాత అవస్థల స్మృతిని తెచ్చుకొని మరింత కుమిలిపోయింది అయమ మనస్సు పరాధీనంగా వుండడంవల్ల పూజలు సరిగా చేయలేకపోయింది- మాధవరావు భార్య హైమ పుట్టింటి కెళ్లడంతో వంటవార్పుకూడా ముసలామె నెత్తిపైనే పడింది- కొడుకుమీది దిగులుతో ఆమెపొయ్యిమీది అన్నంమాటే మరచిపోయింది- మాడు కంపు" గుప్పున రావడంతో తేరుకొని వట్టి చేతులతోనే దించబోయి, కాలడంతో తటాలున విడిచింది-

ఈ ధ్వని వినడంతోనే ఆఫీసు కాగితాలు వ్రాసుకుంటూన్న మాధవరావు కాగితాల అట్టే టేబిలుమీద విడిచి వంట యింట్లోకి పరుగులెత్తాడు- మాధవరావుహృదయం బహు సున్నితమయింది- అతడికి తల్లి అంటే అంత గౌరవం ; భయముకూడా, ముసలమ్మనాటి అవకతవకలకు మరింత కుమిలిపోయింది- మాధవరావు "ఏమిటే అమ్మా" అనడంతో ముసలామె

కన్నులలుండి ఝుటఝుటమని నీళ్లు రాల సాగాయి- కొడుకు ప్రక్కన కూర్చొని, "నీకేం ఖర్మంపచ్చిందే ఇంత చేతులు కాల్చుకునేందుకు- నేనో కేశవిగాడో చేసుకతింటాం- నీవిన్ని పాలు త్రాగి పండుతింటే సరిపోతుంది అని ఓదారుస్తూంటే ముసలామె ఊరటపడింది- ఆనందంతో కొడుకన్నమాటలకు మురిసిపోవడంతో ఆవిడ కండ్లనుండి ఆనందభాష్పాలు రాల సాగాయి కాని కేశవుడన్నమాట వింటూనే ఆవిడ దుఃఖము మరింత హెచ్చింది- "వల్లకాడు కేశవుడు నాకెక్కడ దాపరించాడో నాయనా; చిన్న బాలబుచ్చి కొండనా ? పోయినన్నాళ్ళూ చిన్నతనమేనా : కిరస్తానీకూడు తినిపిస్తాడా ? వాడి దుంపతెగా కులభ్రష్టు పుట్టాడేంరా ; మన పని మనం చూసుకోవాలిగాని లోకంగతి నీదికేం పట్టిందిరా నాయనా మాధవుడూ ; మనకు లేకపోతే యెవ్వరైనా ఇస్తారేమిటి ? పుత్త వెఱ్ఱి బాగుల వాడురా వాడు ;

తండ్రి చచ్చిన క్రొత్తలో యెవ్వడైనా వీడికి చదువు చెప్పించాడా ? తిండిపెట్టడా ?'' అంటూ ముసలామె కేశవుని వాలకంచూచి యేడ్వ సాగింది-

లేనిగొంతు తెచ్చుకొని ముసలమ్మ మాల పిల్లలకు స్నానాలు చేయించడం, ముండమోపి పిల్లలకు చదువులు నేర్పడం ; ఇవన్నీఏమిటివిరా మాధవుడూ ! మన వంశంలో యెన్నడూలేదే అనాచారం : వాడికి పిచ్చికాయాలు'' అంటూ మళ్ళీ ముసలమ్మ కంటికి మంటికి ఒకేధారగా యేడ్వనారంభించింది-

వేపుడి దీపంలో నూనె అయిపోవడం చూచి నూనె పోస్తూ పరధ్యానంలో వుండడంతో విండా పోసి ఆర్పేసింది- మననొకచోట, పూజలొకచోట వుంటే యింతే" అంటూ కుళ్లుకుంది-

కేశవునిపై కోపించే తల్లితో మాధవరావు, వాడిదొకమాదిరి ప్రకృతమ్మా- ఒకరు బాధపడడం చూశ్శేడు చదువుకున్నవాడు ; విశాలమైన బుద్ధుంటుంది- అందుకని వాడి వాడి పోసుకోడం దేనికమ్మా" అన్నాడు కేశవుని తత్వం తెలుసుగాబట్టి-

"అవును వాడి జాడ్యం నీకూ పట్టుకుంది- ఇంట్లోవారిని గాలికివిడిచి బయటివారికా సేవలు చేయండి; అయినా రామానుజంగారి సరళతో నావాడి.........కి...."

"చేప్పానుగా చదువుకున్నవాడు, విశాలహృదయమనీ...." అన్నాడు మాధవరావు తల్లితో వాదించడం సబబుగాదని-

## 2

"హైమా; హైమా; త్వరగా మడికట్టుకొని రావే నేను కోళాయికెళ్ళి మడినీళ్ళు తెస్తాను" అంటూ ముసలమ్మ తడిచీర కట్టుకొని కోళాయి కెళ్ళింది,

హైమ అత్తగారి ఆచారంతో విసిగిపోతూంది మగని భయంతో అత్తగా పట్ల ముఖాముఖిన విసుక్కోదు కాని మగనితోమాత్రం వాదించే పేది- రెండు మూడుసార్లు మాధవరావు కోపించి దేహాశుద్ధి చేసాడుకూడా ; అయినా యెంతకాలమని కట్టుకున్న భార్యను చాపతన్నగలడు ? అంచేక హైమ యెంత గొణుక్కున్నా మూగనోము పట్టేవాడు మాధవరావు-

కొళాలు దగ్గర ఒకటే గుసగుసలు, ఇంట్లో ఆచారానికి బయటి అనాచారానికి బాగా సరిపోయింది- అనడం, అమ్మలక్కలు ఒకటే పక్కలెగరేసుకొని నవ్వడం ! ఇంతలోసరళకూడా మంచినీళ్ళకు రావడంతో అమ్మలక్కల నవ్వులు ఆగలేకపోయాయి, అవ్వగారూ కోడలు పట్టు కెత్తుంది- కాస్తావై దొలగండి, తరువాత కోళాయి శుద్ధిచేతురుగాని అంటూ అంది ఒకావిడ; ముసలామెకు మండుకపోయేంతటి కోపంపచ్చింది- ఆ ఇకఇకలు- పకపకలకు ఓర్చుకొలేక పోయింది

సరళవైపు తిరిగి సిగ్గూశరం పుండనక్కర్లేదు. చూశావా ప్రపంచం యేమనుకుంటుందో; అన్నెం పున్నెం యెరగని పిల్లాణ్ణి వలలో వేసుకుందామని చూస్తున్నావే: నీలాంటి వాళ్లుండబట్టే కలియుగం యింత మాడిచస్తోంది, ముండమోపి దానికి ఈ రంగులేమిటి ? ఈ వేషాలేమిటీ !" అంటూ గబగబా యింటిముఖం పట్టింది.

సరళ మోడు బారిన వృక్షం! ఆశాలతలన్నీ అంతరించినవి. పుష్పం చిగిర్చకముందే దైవోపహత। కేశవరావు ఆవిడ హృదయంలో మళ్లీ ఆశాజ్యోతిని వెలిగించడానికి పూనుకున్నాడు. సరళకూడా 'డిగ్రీ" పుచ్చుకుంది- తల్లిలేదు- తండ్రిమాత్రమున్నాడు- రామానుజానికి "సరళ" ఒక్కటే కూతురవడంచేత ఆమెకు అడ్డు చెప్పేవాడుకాడు.

ఆచారాలు అన్నీ అమరేసరికి పదకొండు గంటలవడంతో మాధవరావు తిండి తినకుండానే కాగితాల కట్టలు చంకపెట్టుకొని గబగబా అఫీసుకెళ్లాడు, అనాడు అతనికి కోపం ఆకాశాన్నందుకుంది- ముసలమ్మ నీళ్లుతెస్తూ మాధవరావు కెదురయింది- ఏరా అన్నం తినకుండానే వెళ్తున్నావా అన్న మాటలకు మాధవరావు జవాబియ్యలేదు- సరిగదా తిరిగి చూడనైనా లేదు.

తడితో వణకిపోతూ ముసలమ్మ వంట ఇంట్లో బిందె దించింది- పొయ్యిలో కట్టెలు మండి బూడిదై ఊరకుంది- హైమా అని కేకేసింది- జవాబులేదు-

తిన్నగా ఇల్లంతా రోధించింది ! పలుకు పొలకువలేదు, మేడమీది కెక్కిచూసింది- కేశవుడు చదువుకుంటున్నాడు కూర్చీలో పడుకొని ఒకప్పుడైతే ముసలామె కేశవుని పలుకరించేది గాదు, కాని సమయం అలా రావడంతో 'కేశవా వదినేదిరా !" అంటూ లేని స్వరాన్ని తెచ్చుకొని, కేశవుడు ఉలిక్కిపడిచూశాడు! అమ్మ.... అమ్మే! తన దూపముదగ్గరకు రావడమే!" అన్నయ్య ఏదో అరుస్తూన్నట్టు వినిపించింది, ఎక్కడ వెళ్ళిందేమటమ్మా?"అని తిరుగ కేశవుడు తల్లినడిగాడు ! ముసలమ్మ బదులు చెప్పలేదు. తలకొట్టుకుంటూ "కులం చెడిన వాళ్ళింట్లో మర్యాద మట్టసంగల పిల్ల ఉంటుందా । మాలమంగలిలో కలసిపోతుంటే చూస్తుందా! మరది ముండమోపిదానితో.... ....సిగ్గుచేటుగాదూ :" అంటూ ముసలమ్మ జట జట నీళ్ళు రాల్చింది !

వదినను అన్నయ్య ఎందుకు కొట్టాడో కేశవునిక తెలుసు. ముసలిదానితో నేవెగలేను, దినానికి ఇవవైసార్లు చన్నీళ్ళల్లో ముంచుతుంది, నాకీ కాపురం వద్దు''అని వదిన తిరగబడి మాట్లాడడం కేశవుడు చెవులార విన్నాడు. అయినా ఆ మాట చెప్పితే తల్లి మరింత దుఃఖిస్తుందనీ, ఆవిడ తనవల్లనే అమితంగా కుమిలిపోతున్నదనీ కేశవుడు తల్లితో చెప్పలేదు. కాని వదిన అన్నయ్యకిమ్మని యిచ్చిన జాబునుకూడా కేశవుడు చూపించదలచుకోలేదు. దేవతార్చన చేసుకుందామని ముసలమ్మ వంటయింట్లోకి వెళ్లింది!

ఇప్పుడా యింట్లో ముసలామెకు బొత్తిగా శాంతిలేదు. అప్పుడప్పుడే విస్తరాకులు ఎత్తి వేయడానికి తలవాకిటికి వచ్చింది. ఇంతలో ఒక జవానువచ్చి అమ్మగారూ మీరుదీంట్లో సంతకము చేయాలి'న్నాడు, ముసలామె విస్తుపోతూ ఇదేం ఖర్మంబాబూ ! మహారాజుల్లాంటి ఇద్దరు మగపిల్లాళ్ళని పెట్టుకొని నేనుసంతకం చేయడందేనికి? అంది అమాయకంగా !

"కాదమ్మా మొన్నమీరు బ్యాంకుకు రెండు వందలు పంపారుకదా । అందుకని మీ దస్తూరి కావాలన్నారు బ్యాంకివారు" అన్నాడు జవాను తొందర చేస్తూ.

"ఎగతాళి ఎందుకయ్యో జవానయ్యా! నా ముఖమేమిటి రెండవందలు పంపేదేమిటి ? పొరపడుతున్నావేమొ ! వెళ్ళిపో!" అని గదురుకుంది ముసలమ్మ.

జవాను విసుక్కోని" సరే ఈ చీటి మీ చిన్న బ్బాయికి చూపించి సంతకం చేసిరేపు బ్యాంకికి పంపండి. అని ఒకచీటి యిచ్చివెళ్లాడు. ఆ చీటి చూసేందుకు నోటులాగుంది. మొదట ముసలమ్మ నోటని భ్రమసింది మళ్లీ దానిపై సిరా అక్షరా లుండడంతో కాదని నిర్ణయించుకుంది.

గబగబా కేశవుని చూపాలని మేడెక్కింది. ఎక్కిందేకాని అడగొంతు వినిపించేసరికి పిల్లి లాగా వెళ్లి పొంచి వింటూంది.

"అయితే మీ వదినగారు అలా చెప్పకుం డానే వెళ్లొచ్చంటారా ?"

ఆచారాలతో ఆవిడ విసిగిపోయింది" అన్నాడు కేశవుడు.

"విసిగిపోతే మాత్రం చెప్పండే వెళ్ళేదా ! అసలు పూర్వీకులు ఏదో ఆచారవంతులుగా వుంటారు; వారిదేం తప్పుంది పాపం,

"అయితే నీకు కొళాయిదగ్గర జరిగిన శాస్తి చాల లేదన్నమాట !"

"ఆ పోనిద్దురూ ! నేనింకా దాన్నే మనసులో వుంచుకున్నా ననుకున్నారా ! పెద్దమనిషి ఒకమాట అంటే తప్పా ! మనిద్దరకూ సంబంధమున్నట్లు తెలిస్తే కోప్పడుతుంది కాని.........మామూలుగా ఆవిడకు నాపైన కోపం యెందుకుంటుంది చెప్పండి."

"మా అమ్మమీద నాకు ప్రేమ లేదనుకున్నావా సర ; నా గుణం ఆవిడ కర్థంకాదుగాని మొన్న నే రె డువందలువేసి అవిడ పేరిట బేంకిలో ఉంచాను. అసలు మీ నాన్నదగ్గిర వుద్యోగం చేస్తుందేది మా అమ్మకు తెలీదు" అన్నాడు కేశవుడు చిరునవ్వుతో.........

"మావగారి దగ్గర అల్లుడు వుద్యోగం చేయడ మంటే గంటలకొద్ది పనుంటుందంటారా; అసలు ఉద్యోగమేమిటి యింకా ? ఏలాగైనా అత్తగారి మనసు మార్పించాలనేనండి నా ఉద్దే శం;" అంటూ సరళ కేశవుని ముఖంలోకి చూసింది.

ముసలమ్మ "గబుక్కున" వాకిలి త్రోసింది- సరళ బెదరుకుంది. కేశవుడు తల వంచుకొని నక్కాడు.

పమిటతో కన్నీరు తుడుచుకుంటూ ముసలమ్మ "అమ్మా; సరళా; నీ బుద్ధి పెద్దదానికి లేకపో యిందితల్లీ; నీవు ఇంతటి సద్గుణవంతురాలవని తెలుసుకోలేక పోయాను. మొన్న మా కేశవుడు మీటింగులో మాట్లాడే టప్పుడూ దూరంగా నిలు చోని విన్నా. వాడు చెప్పిందల్లా సత్యమే. కేశి గాడు ఉద్యోగం లేకుండా ఉన్నాడని వాడినెంతో గొణిగాను. వాడిపేరు దినము పత్రికలో మొదల డంచూసి ఏవగించుకునేదాన్ని సరళా కేశిగాడు నామీద ఎంత ప్రేమతో వున్నాడో యిప్పుడర్థ మయింది అతివినయంగా వర్తించే మాధవుడు నాతో మాట్లాడడం మానినాడు హైమ అసలు కే ఉడాయించింది. రేపే దానిని జాబువ్రాస్తా మరది పెండ్లికిరమ్మని ఆచారాలతో బాధ పెట్టనని అంటూ సరళను సమీ పించిపవిట కొంగుతో సరళ కనులనుండి వెడలు ఆనంద భాష్పాలను తుడిచి "మా తల్లే" అంటూ ముద్దిడుకుంది.

మరుసటి నాడే హైమ బస్సుదిగి వాకిట్లో ప్రవేశిస్తూ, అత్తయ్యాదే ముందడుగు అంది చాటెడంతటి ముఖంతో !!

